🌺 కష్టాలను బాపు ఒక దివ్య పరిహారం🌺

సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019



## 🏵 కష్టాలను బాపు ఒక దివ్య పరిహారం🏵

అష్టమి తిధినాడు ఈ పరిహారం చేసినచో, పూర్వీకుల శాపం, కలుగుచున్న అపజయాలు, సంతానలేమి, ఇతరుల శాపాలు, ద్రిష్టి లాంటివి అన్ని అశుభములు మీ జీవితం నుండి తొలగి పోవును.

ఒక్కోసారి మనకు తెలియకనే ఎదుటివ్యక్తి ని శపిస్తుంటాము. ఆపనిని ఎన్నడూ చేయకండి. మనస్సు భాధ కలిగినపుడు, "వారికి ఇటువంటి కష్టాలు వచ్చిన తెలుస్తుంది"- అని అనేస్తుంటాము. అలాంటివి వారి జీవితాన్ని తెలియకనే అధోగతి పాలు చేస్తుంటాయి. అవి తరతరాలుకు తగిలి భాధ పెడుతుంటాయి. అలాంటివి మనకో, మన పూర్వీకులకో

కూడా జరిగి ఉండ వచ్చును. ప్రతికూల శక్తుల ప్రభావం మనకు తెలియకనే మనలను భాధిస్తుంటాయి.

ఇందులకు ఎనిమిది మామిడి ఆకులు బాగా ఉన్నవి, అనగా రంధ్రములు, చినిగి ఉన్నవి గా ఉండరాదు. ఆకులు పూర్తిగా ఉండి, చూడంగానే మన మనస్సుకు ఆహ్లాదం కల్గించునవి గా ఉండాలి.

మీ ఇంటి కుల దైవం ఫోటో ను శుభ్రపరచి ముందు పెట్టు కోవాలి. ఒకవేళ మీ ఇంటి కుల దేవ ఫోటో, లేకున్న ఆ దైవాన్ని తలచుకొని, ఒక దీపాన్ని వెలిగించుకొని పెట్టుకోవాలి.

8 మామిడి ఆకులను వరుసగా ఒక దాని తరువాత ఒకటి, కాడలు మీ దైవం ఫోటోను కానీ, దీపాన్ని కానీ చూచునట్లు అమర్చి ముందుర పెట్టాలి. కోసలు మిమ్ము చూచునట్లు ఉండాలి. వాటికి మధ్యలో పసుపు, కుంకుమ పెట్టాలి.

దాని పైన,ముందుగా ఒక ప్లేటు లో కొబ్బరి తురుమును, కండ చక్కెరను కలుపుకొని పెట్టుకొని, ఆ ఆకులపైన కొద్ది కొద్దిగా ఎనిమిదింటి లోను పెట్టాలి.

పెట్టిన పిదప, మీ దైవాన్ని మనసులో ప్రార్ధన చేయాలి. తెలిసి తెలియక చేసిన పాపం ఫలితాలు దుష్ప్రభావాలు, పరుల శాపాలు, దృష్టి దోషాలు, అన్నీ తొలగి పోవాలి అని ప్రార్ధించండి.

నెలలో రెండు సార్లు అష్టమి తిధి వచ్చును. వరుసగా ఎనిమిది అష్టమి తిధులలో చేయాలి. అనగా రెండు నెలలలోపు అయిపోవును.

ఈ పూజ అయిన తరువాత, ఆ ఎనిమిది ఆకులలోని ప్రసాదాన్ని, కాకి, పిచ్చుక లాంటి పక్షులకు ఆహారంగా పెట్టాలి. నమ్మకంతో చేయండి.

ఈ పరిహారం చేయడం పూర్తి చేస్తూనే, మీ జీవితంలో శుభగడియాలు ప్రారంభమవుతాయి. *తప్పక ఫలించు, పరిహారం.

అష్టమి. ప్రారంభించి, మీ బాధలను, అవి, ఎటువంటివి అయినా సరే, వెంటనే తొలగించు కొనండి. సుఖంగా ఉండండి. ఎవరైనా చేసుకొన వచ్చును